# ప్రగతి పథంలో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు
## జులై 20, 2021 నుండి

1. జులై 2021 నుండి ఆర్థిక సంవత్సరం ముగింపుకి సుమారు 2000 కోట్ల టర్నోవర్ సాధించినందుకు జాతీయ స్థాయిలో ఉత్తమ డి.సి.సి.బి.గా కె.డి.సి.సి.బ్యాంకుకు గుర్తింపు. ఆగష్టు 12, 2022 న ఢిల్లీలో కేంద్ర హోం మరియు సహకార శాఖామాత్యులు శ్రీ అమిత్ షా గారి చేతుల మీదుగా ఆవార్డు తీసుకోవడం జరిగింది.
2. 2021–22 ఆర్థిక సం॥నికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ డి.సి.సి.బి.గా ఆగష్టు 4, 2022 న రాష్ట్ర సహకార శాఖామాత్యులు శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆవార్డు తీసుకోవడం జరిగింది.
3. ఫిబ్రవరి 2022 న కె.డి.సి.సి. బ్యాంకుకు ఉత్తమ పనితీరుకు మరియు కస్టమర్ సంతృప్తికి గాను హైమ్ ఇంటర్‌నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఐ.ఎస్.ఓ. 9001 సర్టిఫికేషన్ లభించింది.
4. నష్టాలలో ( ఇమ్‌బ్యాలెన్స్ ) ఉన్న 33 సహకార సంఘాలకు సుమారు 4.16 కోట్ల వడ్డీ రాయితీని ఇవ్వటం జరిగింది.
5. ఋణములు సత్వర మంజూరు కొరకు 6 డివిజన్లలో ( నండిగామ, విజయవాడ, ఉయ్యూరు, నూజివీడు, గుడివాడ, మచిలీపట్నం ) డి.సి.పి.సి.లను ( డివిజనల్ క్రెడిట్ ప్రాసెసింగ్ సెంటర్స్ ) ఏర్పాటు చేయటం జరిగినది. దీని వలన విజయవాడ మరియు మచిలీపట్నం వరకు రావల్సిన పని లేకుండా డి.సి.పి.సి.లలోనే ఋణ మంజూరు చేయబడుతుంది.
6. జిల్లాలో మొట్టమొదటి సారిగా కె.డి.సి.సి. బ్యాంకు మరియు రిలయన్స్ నిప్పాన్ ఇన్సూరెన్సు సంయుక్త భాగస్వామ్యం ద్వారా లైఫ్ ఇన్సూరెన్స్ తక్కువ ప్రీమియంతో ఋణ గ్రహీతలకు ఇన్సూరెన్స్ సౌకర్యం.
7. బ్రాంచీలకు డబ్బు పంపిణీలో భద్రతను దృష్టిలో పెట్టుకొని సి.ఎమ్.ఎస్. ( క్యాష్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ) ఏజెన్సీలు ద్వారా క్యాష్ మూమెంటు వెహికిల్స్ ఏర్పాటు – గతంలో బ్రాంచిలలో లక్షల ఖరీదుతో ఏర్పాటు చేసిన సోలార్ పవర్ మూలన పడి నిరుపయోగంగా మారగా తక్కువ ఖర్చుతో తిరిగి వాటి పునరుద్ధరణ.– అద్దె జనరేటర్‌ల స్థానంలో 39 కొత్త జెనరేటర్‌లు ఏర్పాటు.
8. డ్వాక్రా గ్రూపులకు 10 లక్షల నుండి 20 లక్షల వరకు ఋణ పరిమితిని పెంపు.
9. ప్లాన్ అప్రూవల్ లేని ఇళ్ళకు పట్టణాలలో గృహమిత్ర పథకం ద్వారా 5 లక్షల వరకు ఋణ సదుపాయం.
10. అర్హత కలిగిన డ్వాక్రా మహిళలకు, బలహీన వర్గాల గృహ నిర్మాణం కొరకు గృహలక్ష్మీ పథకం ద్వారా 35 వేలు ఋణ సదుపాయం
11. గతంలో గల పంట ఋణాలను 3 లక్షల నుండి 10 లక్షల వరకు పెంపు (ఎకరానికి 1 లక్ష చొప్పున)

12. జులై 2021 నాటికి బ్యాంకు టర్నోవర్ 7150 కోట్లు ఉండగా, ప్రస్తుతం ఈ పాలకవర్గం ఆధ్వర్యంలో 9250 కోట్ల వ్యాపారాభివృద్ధిని సాధించింది.

13. అన్ని రకముల వ్యవసాయ ఋణాలకు సంబంధించి మేనేజరుకు 6 లక్షల వరకు మంజూరు చేసే అధికారం ఇవ్వటమైనది.

14. అన్ని రకముల వ్యవసాయ ఋణాలకు సంబధించి ఛీఫ్ మేనేజరుకు 10 లక్షల వరకు , వ్యవసాయేతర ఋణములు 5 లక్షల వరకు మంజూరు చేసే అధికారం ఇవ్వటమైనది.

15. రైతులకు ఇచ్చే ఎల్.టి. లోన్‌లలో గతంలో ఇన్సూరెన్స్ 2.5% నుండి 3% వసూలు చేసేవారు, కాని ఇప్పుడు 0.80% కే ఇఫ్‌కో టోక్యో మరియు ఓరియెంటల్ ఇన్సూరెన్స్ కంపెనీకి పారదర్శకంగా ఇవ్వటం జరిగింది.

16. సంఘంలో షేరు ధనం కలిగిన వ్యక్తి మరణం చెందినట్లైతే మట్టి ఖర్చుల క్రింద కె.డి.సి.సి. బ్యాంకు వారు 6 వేలు, సంఘం వారు 4 వేలు మొత్తం 10 వేలు చనిపోయిన వ్యక్తి కుటుంబానికి అదే రోజున చెల్లించుచున్నారు.

17. రైతు నేస్తం పథకం క్రింది ఎకరం నకు 8 లక్షలు మరియు కర్షకమిత్ర పథకం క్రింద ఎకరానికి 6 లక్షలు దీర్ఘకాల ఋణాలు ఎకరానికి 6 లక్షల వరకు ఋణ పెంపుదల

18. రైతులకు సహజ మరియు ప్రమాద మరణాలకు 1 లక్ష రూపాయలు ఎల్.ఐ.సి. ద్వారా ఇన్సూరెన్సు. మొత్తం ప్రీమియం రూ.850/- లో కె.డి.సి.సి. వారు 40% , లబ్దిదారుడు 40%, సంఘం వారు 20% చెల్లించుచున్నారు. జిల్లాలో 26,500 మంది రైతులు ఈ ఇన్సూరెన్సు పథకాన్ని వినియోగించుకున్నారు.

19. జులై 2021 నుండి జిల్లాలోని 151 సహకార సంఘ నూతన భవనాలకు మరియు మౌలిక వసతుల నిమిత్తం సుమారు 40 కోట్లు ఋణం మరియు 2.10 కోట్లు పైగా సి.డి.ఎఫ్. గ్రాంటుగా పంపిణీ.

20. పట్టణాలలో జగనన్న శాశ్వత గృహ హక్కు ( ఓ.టి.ఎస్ ) క్రింద సమకూరిన ఇంటి పట్టా తనకా పెట్టుకొని సహకార గృహహక్కు పథకం ద్వారా పట్టణాలలో రూ.లక్ష వరకు, గ్రామాలలో రూ.యాభై వేలు వరకు ఋణ సౌకర్యం

21. కె.డి.సి.సి. బ్యాంకు విజయవాడ లోని ప్రాంతీయ కార్యాలయంలో 560 లాకర్ల ఏర్పాటును మార్చి 2, 2022 న ప్రారంభించిన నాబార్డు చైర్మన్ శ్రీ చింతల గోవిందరాజులు. రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా ఉదయం 6 గం.ల నుండి రాత్రి 10 గం. వరకు లాకర్ల వినియోగించు కొనే సౌకర్యం. ప్రాంతీయ కార్యాలయంలో సుమారు 34 లక్షల వ్యయంతో ఆధునీకరణ పనులు చేయటం జరిగింది.

22. రాష్ట్ర ప్రభుత్వం మరియు నాబార్డు సంయుక్తంగా ప్రతి గ్రామంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో రూ.33 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామీణ గిడ్డంగుల పనులు కె.డి.సి.సి. బ్యాంకు పర్యవేక్షణలో జిల్లాలో వేగంగా పనులు జరుగుచున్నవి.

23. పి.పి.సి.లకు క్వింటాల్ ధాన్యం సేకరణలో గతంలో ఇచ్చే రూ.32.50 పై. ప్రభుత్వాన్నే కొనసాగించమని హమాలీ చార్జీలు రూ.25 నేరుగా రైతులకు ప్రభుత్వమే చెల్లించాలని బకాయిలు ఉన్న 80 కోట్లు సహకార సంఘాలకు సివిల్ సప్లై కార్పోరేషన్ వెంటనే విడుదల చేయాలని అలానే ప్రభుత్వం నుండి వడ్డీ రాయితీ క్రింద కె.డి.సి.సి. బ్యాంకుకు రావాల్సిన రూ.40 కోట్లు వెంటనే చెల్లించాలనే డిమాండ్‌తో ప్రభుత్వంపై వత్తిడి.

24. సకాలంలో సక్రమంగా పారదర్శకంగా అన్ని రకాల ఋణ మంజూరు కొరకు లోన్ యాప్, వెబ్‌సైట్ మరియు మొబైల్ యాప్ ప్రారంభించటం జరిగింది. జిల్లాలో ఋణం కోసం ధరఖాస్తు చేసిన 15 రోజులలో ఋణ మంజూరు మరియు పంపిణీ

25. జిల్లాలోని 57 బ్రాంచీలలో ఎప్పుడో 2012లో ఏర్పాటు చేసిన కంప్యూటర్‌ల స్థానంలో సుమారు 2.5 కోట్ల వ్యయంతో అధునాతన పరిజ్ఞానం కలిగిన కంప్యూటర్‌లు, ప్రింటర్‌లు, స్కానర్‌లు కొనుగోలు

26. బ్యాంకులో ఇప్పటి వరకు ఉన్న పోలరీస్ వారి పెనేషియా సాఫ్ట్‌వేర్ నుండి అధునాతన టెక్నాలజీ కలిగిన టి.సి.ఎస్. వారి B@NCS - 24 సాఫ్ట్‌వేర్ కు మార్పు చేయటం అయినది.

27. ఐ.బి.పి.ఎస్ ద్వారా సెప్టెంబరు 2021 బ్యాంకులో 72 మందికి స్టాఫ్ అసిస్టెంట్‌లుగా, 28 మందికి అసిస్టెంట్ మేనేజరుగా మొత్తం 100 మంది నూతన నియామకం,

28. అర్హత కలిగిన 80 మందికి బ్యాంకులో 2021 సెప్టెంబరులో పదోన్నతులు మరియు 2022 సెప్టెంబరులో మరో 38 మందికి పదోన్నతులు కల్పించటం జరిగింది.
150 కోట్లు దాటిన బ్రాంచ్‌లలో పనితీరు సులభతరం చేయుటకు 20 చీఫ్ మేనేజర్ల పోస్టులు ఏర్పాటు.

29. బ్యాంకు సిబ్బందికి 2021 సంవత్సరానికి ప్రోత్సాహకంగా 45 రోజుల వేతనంను, మరియు హెల్త్ ఇన్సూరెన్స్ క్రింద 5 లక్షల రూపాయలు ఏర్పాటు.

30. గతంలో బ్యాంకు సిబ్బందికి 2017 నుండి పెండింగ్‌లో ఉన్న వేతనంను 25% వరకూ పెంపుదల. నూతన పి.ఆర్.సి. అమలు ద్వారా ఏరియర్స్ 2022 మార్చిలో 16 కోట్లు బ్యాంకు సిబ్బందికి చెల్లింపు.

31. పి.ఏ.సి.ఎస్. సంఘ చైర్ పర్సన్‌లకు మరియు సిబ్బందికి 3 లక్షల వరకు ఆరోగ్య భీమా

32. జిల్లాలో 4 నూతన బ్రాంచిలు ఏర్పాటు.
1) కానూరు 2) గవర్నర్‌పేట 3) ఒన్ టౌన్, విజయవాడ 4) రెడ్డిగూడెం, వెల్లటూరు, చిల్లకల్లు, నందిగామ నందు ఎక్స్‌టెన్షన్ కౌంటర్ త్వరలో ఏర్పాటు.

32. ఎసైన్డ్ భూములకు బ్యాంకు ద్వారా పట్టాదారు పాసు పుస్తకం కలిగిన వారికి ఎకరాకు ఒక లక్ష పంట ఋణ సదుపాయం.

33. జిల్లాలో డిపాజిట్లపై మిగతా బ్యాంకుల కన్నా అత్యధికంగా 6.50% మరియు సీనియర్ సిటిజన్‌లకు & పి.ఏ.సి.ఎస్.లకు 7.25% వడ్డీ చెల్లింపు

34. అన్ని బ్యాంకుల కంటే అతి తక్కువ వడ్డీ, కేవలం 58 పైసలకే బంగారు ఋణాలు.

35. జిల్లాలోని సహకార సంఘ అధ్యక్షులకు, గోల్డ్ అప్రైజర్ చార్జీలు రూ.10 లక్షల వరకు ఉచితం.

36. సహకార సంఘాల ఆర్థిక బలోపేతం కొరకు లాభాల బాటలో నిలిపేందుకు అవకాశం ఉన్న పి.ఏ.సి.ఎస్.లకు స్ట్రాంగ్ రూం, లాకర్స్, క్యాష్ కౌంటర్లు, చెస్ట్‌లు, గోల్డ్ లోన్ సౌకర్యం, గోడౌన్స్, పెట్రోల్ బంకులు మరియు ఇతర ఆప్కాబ్ మరియు నాబార్డు గుర్తించిన వ్యాపారాలు నిర్వహించటానికి చేయూత

37. వత్సవాయి, తేలప్రోలు, పెద్దాపురం మరియు ఆగిరిపల్లి బ్రాంచి పరిధిలో నూతన ఎ.టి.ఎమ్. ఏర్పాటు మరియు జిల్లాలో నూతన బ్రాంచీలు మరియు నూతన ఎ.టి.ఎమ్.లు ఏర్పాటుకు కృషి.

38. అద్దె భవనములలో నడుస్తున్న కాటూరు, చిన్నాపురం మరియు విజయవాడలోని సత్యనారాయణపురం బ్రాంచీలకు స్థల సేకరణ చేసి స్వంత భవనములు నిర్మించటం జరుగుచున్నవి. కంచికచర్ల, మొవ్వ, తేలప్రోలు, ఆగిరిపల్లి, తిరువూరు, జగ్గయ్యపేట, నందిగామ, పాయకాపురం, వత్సవాయి, చందర్లపాడు, చాట్రాయి మరియు పెద్దాపురం బ్రాంచిల ఆధునీకరణ పనులు చేయటం జరిగింది.

39. ఇటీవల కాలంలో కడప జిల్లా ప్రొద్దుటూరులో జరిగిన ఆప్కాబ్ సర్వ సభ్య సమావేశంలో ప్యాక్స్ అధ్యక్షులకు టర్నోవర్‌ల బట్టి గౌరవ వేతనం రూ.5 వేలు / రూ. 3 వేలు / రూ. 2 వేలుగా పెంపమని ప్రతిపాధన.

40. గడిచిన సం॥ కాలంలో జిల్లాలో ఓ.టి.ఎస్. ద్వారా ఋణ గ్రహీతలకు మొత్తం రూ.3 కోట్ల 30 లక్షలు మాఫీ. దీనిలో ఒక కోటి రూపాయలు ప్యాక్స్ భరించగా, 2 కోట్ల 30 లక్షలు కె.డి.సి.సి. బ్యాంకు భరించింది.

41. ప్యాక్స్‌లకు బంగారు ఋణాల క్యాష్ క్రెడిట్‌పై వడ్డీని గతంలో ఇస్తున్న 9.5 శాతం వడ్డీని కె.డి.సి.సి. బ్యాంకు 7 శాతంకు తగ్గించటం జరిగింది.

42. జిల్లాలోని 425 **సహకార సంఘ అధ్యక్షులతో** మరియు **సహకార సంఘ కార్యదర్శులతో** విజయవాడ, నూజివీడు, గుడివాడ మరియు మచిలీపట్నం డివిజన్‌ల వారీగా ఎటువంటి సమాచారమైనా త్వరగతిన చేరవేయటం కోసం వాట్సాప్ గ్రూప్‌లను ఏర్పాటు చేయటం జరిగింది.

43. జిల్లాలో మొట్టమొదటి సారిగా కె.డి.సి.సి. బ్యాంకు ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధుల భాగ స్వామ్యం తో మార్చి 8, 2022 న మహిళా దినోత్సవం సందర్భంగా 57 బ్రాంచీలలో ఒక్కొక్క బ్రాంచికి 5 గురు మహిళలకు మరియు జిల్లా కేంద్రంలో 10 మంది మహిళలకు సన్మానం చేయటం జరిగింది.

44. ఫ్రాడ్ కేసులలో వేగవంతమైన విచారణ కొరకు ప్రయత్నం. 2017 లో పెడనలో జరిగిన 32 కోట్ల అవకతవకల రికవరీలో ఈ పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన తరువాత 9.35 కోట్లు వసూలు చేయటం జరిగింది, అలానే రికవరీల మీద ప్రత్యేకమైన దృష్టి. భాద్యులైన ఉద్యోగస్తులపై కఠిన చర్యలు.

45. రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన జగనన్న తోడు, జగనన్న పాల వెల్లువ, కస్టమ్ హైరింగ్ సెంటర్లు, వైయస్సార్ జగనన్న మోడల్ కాలనీ ఇళ్ళు, వైయస్సార్ ఆసరా, తదితర కార్యక్రమాలలో వాణిజ్య బ్యాంకుల కన్నా ఎక్కువ మొత్తంలో ఋణ పంపిణీ

46. ఫేస్ రికగ్నేషన్ ద్వారా శాలరీ అటాచ్డ్ బయోమెట్రిక్ అటెండెన్స్ పద్ధతిను ప్రవేశపెట్టడం జరిగింది.

47. డి.ఎల్.ఇ.సి. ( డిస్ట్రిక్ట్ లెవల్ ఎమ్పవర్మెంట్ కమిటీ ) మీటింగ్ల ద్వారా సహకార సంఘాలలో నూతన హెచ్.ఆర్. పాలసీ అమలుకు కృషి.

48. ఆప్కాబ్ సి.టి.ఐ. ద్వారా జిల్లాలోని 425 సహకార సంఘాల అధ్యక్షులకు డివిజన్ల వారీగా సెప్టెంబరు 2022, 5వ తేది నుండి 10వ తేది వరకు ఒకరోజు అవగాహనా తరగతులను నిర్వహించటం జరిగింది.

స్థలం: విజయవాడ
తేది: 19/10/2022

తన్నీరు నాగేశ్వరరావు
చైర్మన్, కె.డి.సి.సి. బ్యాంకు